## సిఎంఆర్ఎఫ్‌కు ఉద్యోగుల రూ.5 కోట్ల విరాళం : షబ్బీర్



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** వరదల కారణంగా నష్టపోయిన బాధితుల సహాయార్థం జిల్లా ఉద్యోగులు తమ ఒకరోజు వేతనం రూ. 5కోట్లను విరాళంగా ప్రకటించారు. ఈ మేరకు బుధవరం ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్తో ఉద్యోగ జెఏసీ చైర్మన్ అలుక కిషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సమావేశమయ్యారు. విరాళానికి సంబంధించి సమ్మతి పత్రాన్ని షబ్బీర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యోగులను అభినందించారు. ఉద్యోగులు తమ సమస్యలను షబ్బీర్ అలీకి వివరించగా సానుకూలంగా స్పందించిన ఆయన సిఎం రేవంత్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు.


# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 05 సెప్టెంబరు, 2024 | పేజీలు :6


# రోడ్లా... ఇవి నదులా..!





**ప్రజాపక్షం/ముధోల్ :** ముధోల్ పేరుకే నియోజకవర్గ కేంద్రం నియోజకవర్గ లో ఉండాల్సిన ఎలాంటి వసతులు లేవు.ఎక్కడ చూసిన సమస్యలే.పై ఫోటోలో ఏదైతే కనబడుతోందో అది వాగు కాదు,నది కాదు ముధోల్ లోని బస్టాండ్ నుండి ఊళ్లోకి వెళ్లే ప్రధాన రోడ్డు,డ్రైనేజి లు లేక వర్షపు నీరు మొత్తం రోడ్డుపై ప్రవహిస్తూ వాహనదారులకు తీవ్ర ఇబ్బందిగా మారింది.ఎన్నో ఏళ్లుగా ఈ రోడ్డు ఇలానే ఉంది,వర్షాకాలం వస్తే సరి అంతే సంగతి.నాలాల ద్వారా పోయే నీరు మార్గం లేక రోడ్డు పై ప్రవహిస్తోంది.ప్రతి గ్రామంలో మార్పు జరిగిందేమో కానీ ముధోల్ లో మార్పు కనుచూపు మేరలో కూడా కనబడదు.గత ఎన్నో ఏళ్లుగా అదే ఊరు అవే సమస్యలు,అధికారులు మారిన ప్రజాప్రతినిధులు మారిన ముధోల్ మాత్రం ఇంతే,ఆసుపత్రి నుండి రోడ్డు,డ్రైనేజి లు ఇలా ప్రతి రంగంలో సమస్యే,సమస్యల నిలయం ముధోల్ అన్న సరితూగే విషయమే గ్రామంలో విశాలవంతమైన రోడ్లు లేవు,ముఖ్యంగా ప్రధాన రోడ్లు ఎక్కడ చూసిన గుంతలతోనే.ప్రతి ఎన్నికల ముందు ముధోల్ ను అన్ని రంగాలను అభివృద్ధి చేస్తామన్న నాయకుల మాటలు వాగ్దానాలకే



సరిపోతున్నాయి తప్ప కార్యరూపం దాల్చట్లేదు.ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు,అధికారులు ముధోల్ అభివృద్ధి పై దృష్టి పెట్టి స్థానికుల సమస్యలను పరిష్కరించి కనీస వసతులు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.


## శిథిలావస్థకు చేరిన పల్లె దవాఖాన



**ప్రజాపక్షం / మాక్లూర్ :** నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండలంలో చిక్లి, గుంజిలి, కొత్తపల్లి, వల్లభాపూర్ సంబంధించిన పల్లె దావఖానల, చిక్లి గ్రామంలోఉమ్మడి ఆంధ్రప్రదేశ్ టిడిపి ప్రభుత్వ హయాంలో మండవ వెంకటేశ్వరరావు శాసనసభ్యులుచే ఈ దావఖాన నిర్మించారు. గత మూడురోజులుగా కురుస్తున్న వర్షానికి మందులు, సామగ్రి బురదమయమై పనికిరాకుండా పోయాయి సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో రూం కావాలంటూ చిక్లి గ్రామాభివృద్ధి కమిటిని సంప్రదించగా వారు ఈ సామగ్రిని మరో రూములో భద్రపరుచుకోమని సమకూర్చడం జరిగిందని గ్రామాభివృద్ధి కమిటికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత ముప్పై సంవత్సరాల క్రితం ఈ పల్లె దావఖాన నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందని పూర్తిగా శిథిలావస్తకు చేరుకొని చిన్న చినుకు పడితే చాలు నీటితో రూములన్ని బురదమయమవుతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు మారినై అధికారులు మారారు కానీ పరిస్థితి ఇలాగే ఉండడం ఒకింత ఆందోళన ఉందని సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి చిక్లి గ్రామ పల్లె దావఖానని మరో కొత్త బిల్డింగ్ ఏర్పడే విధంగా చర్యలు చేపట్టాలని ఇరు గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు. ఇరు గ్రామాల సౌకర్యార్తం తక్షణమే ఉన్నతాధికారులు ప్రజాప్రతినిదులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## ఒక గేటు ద్వారా
# నిజాంసాగర్ నీటి విడుదల

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ ప్రాజెక్టు ఎగువప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల వలన ప్రాజెక్టు పూర్తిస్థాయి జలకలను సంతరించుకుంది. ఈ నేపథ్యంలో నిజాంసాగర్ నిండుకోవడంతో తెలంగాణ మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ ఆగ్రో ఇంద్రస్టీస్ చైర్మెన్ కాసుల బాలరాజ్‌తో కలిసి గంగమ్మతల్లికి పూజలు నిర్వహించి అనంతరం 6వ నెంబర్ గేటును ఎత్తివేసి మాంజీరాలోకి నీటిని విడుదల చేశారు. ప్రస్థుతం ప్రాజెక్టులో 1403.45 అడుగులు(15.9) టీఎంసీల నీటి నిల్వతో కొనసాగుతుందని, కాగా ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405.00, 17.802 టీఎంసీలకు గాను ప్రస్థ/తం 1403.45 అడుగులు, 15.9 టీఎంసీల నీరు నిల్వ ఉందని నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. నీటి ఉధృతి



పెరిగితే మరిన్ని గేట్లు ఎత్తివేసి నీటిని దిగువకు విడుదల చేస్తామన్నారు. అదేవిధంగా సింగూరు ప్రాజెక్టుకు 46 వేల క్యూసెక్కుల వరద ఇన్‌ఫ్లో కొనసాగుతుందని, సింగూరు పూర్తిస్థాయి నీటిమట్టం 523.600 మీటర్లు (29 టీఎంసీలు) కాగా ప్రస్థుతం 522.770 మీటర్లు (25.402టీఎంసీల) నీరు నిల్వ ఉందని, ప్రాజెక్టులోకి వరద తీవ్రత పెరిగితే రాత్రికి రాత్రి గేట్లు ఎత్తివేసి దిగువన ఉన్న నిజాంసాగర్‌కు నీటిని విడుదల చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు, పాల్గొన్నారు.

## అవయవ దానం చేయండి



**ప్రజ పక్షం/రామగిరి :** అవయవ దానం నేత్రదానం వంటివి చేయాలని కమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి సిహెచ్ లింగమూర్తి అన్నారు. కరీంనగర్ లోని వీ కన్వెన్షన్ హాల్లో వెంకట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంపాక్ట్ గంప నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అవయవదానంపై నేత్రదానంపై అవగాహన కల్పించారు. దీనికిగాను 1590 మంది విద్యార్థులు వ్యాపారులు హాజరయ్యారు. 39వ జాతీయ నేత్ర దాన పక్షోత్సవాల సందర్భంగా అవయవదేహ దానాలపై సదాశియ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు తదితరులకు అవగాహన కల్పించారు. నేత్రదానంతో మరొకరికి కంటి చూపు ఇచ్చిన వారం అవుతామని అన్నారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా నేత్రదానం చేయాలని కోరారు. అలాగే అవయవదానంతో విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కమాన్పూర్ లైన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లబెల్లి శంకర్ లైన్స్ క్లబ్ గవర్నర్ ఎన్ వి రావు వెంకట్ గంప నాగేశ్వరరావు తదితరులు హాజరై ధన్యవాదాలు తెలిపారు.

## విజేతలుగా ఆర్కే-7, న్యూటెక్ జట్లు



ప్రజాపక్షం/ శ్రీరాంపూర్ :వార్షిక క్రీడా పోటీలలో భాగంగా శ్రీరాంపూర్ ప్రాంతం ప్రగతి మైదానంలోని సిఇఆర్ క్లబ్‌లో కబడ్డీ పోటీలను క్రీడల గౌరవ కార్యదర్శి కె. స్వజన్ పాల్ ప్రారంభించారు. బుధవారం జరిగిన ఈ పోటీలలో ఆర్కే7 అండ్ ఆర్కే న్యూటెక్ గనుల గ్రూపు జట్టు గెలిచి విజేతలుగా మొదటి స్థానంలో నిలిచారు. అలాగే ఆర్కే5 అండ్ ఆర్కే6 గనుల గ్రూపు జట్లు రెండవ స్థానంలో నిలిచారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ సూపర్‌వైజర్ సిహెచ్ అశోక్, కోఆర్డినేటర్ ఎస్.నరసయ్య, జనరల్ కెప్టెన్ ఎం.శ్రీనివాస్, ఇండోర్ కెప్టెన్ తోట సురేష్, సీనియర్ ఇన్స్పెక్టర్లు రామిరెడ్డి, స్వామిపాల్గొన్నారు.

## ఆయుర్వేద వృద్ధాప్య వైద్యశిబిరం

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం ఆయూష్ విభాగం ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ధర్పల్లి ఆధ్వర్యంలో వృద్ధాప్య వైద్యశిబిరాను ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా జిల్లా ఆయూష్ విభాగం ఇన్‌చార్జి డాక్టర్ నారాయణరావు విచ్చేసి ధన్వంతరి విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతిప్రజ్వలన చేసి వైద్యశిబిరాను ప్రారంభించి మాట్లాడారు. శిబిరంలో దీర్ఘకాలిక వ్యాధులు, కీళ్లనొప్పులు,చర్మరోగాలు,అర్శ మొలలు,జ్వరాలు,సీజనల్వ్యాధుల మలబద్ధం వంటి మొదలైన వ్యాధులకు 112 మంది రోగులకు వైద్య పరీక్షలునిర్వహించిఉచితంగా మందులుఅందజేశామన్నారు. వైద్యసిబ్బంది పురుషోత్తం,మురళి, జయరాజు, ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాణ్యమైన భోజనం అందించాలి



ప్రజాపక్షం/చందుర్తి: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం భోజనశాలను పరిశీలించారు. విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన



ప్రజాపక్షం/ నందిపేట్ ;నందిపేట్ మండలంలోని సిద్దాపూర్, కుద్వాన్‌పూర్ గ్రామాలలో బుధవారం సీజనల్ వ్యాధుల గురించి గ్రామస్తులకు ప్రభుత్వ వైద్య సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ గ్రామాలలో ఎస్సీ, బిసి వసతి గృహాలలో ఈగలు, దోమల నివారణకు పైరెత్రియం ఇండోర్ స్ప్రే చేయించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ఆదేశాల మేరకు నందిపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రవీణ్, సిబ్బంది పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచించారు. నిలువ నీరు ఉన్న ట్యాంకులను శుభ్రం చేశారు. ఇంటి చుట్టు పరిసరాలు పరిశుభ్రం చేసుకోవాలని వైద్య సిబ్బంది సూచించారు. ఈ కార్యక్రమంలో దేవన్న, సురేందర్, పద్మావతి,, ఆశ సిబ్బంది, వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

# పండగలను శాంతియుతంగా జరుపుకోవాలి..



ప్రజాపక్షం/ఎడపల్లి:గణేష్, మిలాద్ ఉన్ నబీ వేడుకలను శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఎడపల్లి మండల కేంద్రంలోని ఓ పంక్షన్ హాల్ లో వివిధ మత సంఘాల పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా హిందూ, ముస్లిం మత పెద్దల అభిప్రాయాలు, సలహాలు, సూచనలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ.. ఈ నెల 7వ తేది నుంచి 11రోజుల పాటు జరిగే వినాయక నవరాత్రి వేడుకలు, ఈ నెల 17వ తేదిన జరిగే మిలాద్ ఉన్ నబీ వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా వినాయక్ ప్రతిమలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రజలు, వినాయక చవితి నిర్వహకులు పోలీసులు సూచించిన సూచనలను తూచా తప్పకుండా పాటించలని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు. అంతేగాకుండా ప్రతి మండపాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, మండపాల వద్ద నిర్వహకులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలన్నారు.ఈకార్యక్రమంలోబోధన్ఎస్ఐనవీన్‌కుమార్,ఎస్సైవంశీకృష్ణారెడ్డి,మండలంలోనిఆయాగ్రామాలమండపాల నిర్వహకులు,యువకులు,ముస్లింమతపెద్దలుపాల్గొన్నారు.

# బియ్యం అందించి పరామర్శించిన కడారి రాములు



ప్రజా పక్షం/వేములవాడ టౌన్: రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన కోరేపు లక్ష్మయ్య గత 4 రోజుల క్రితం మరణించడం జరిగింది. ఎస్సీ కులానికి చెందిన లక్ష్మయ్యకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. తెలంగాణా రాష్ట్రం వచ్చినాక గత ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ ఇండ్లు, 3 ఎకరాల భూమి, దళిత బంధు ఇస్తామని, హామీలను అమలు చేయలేదని అన్నారు. కోరేపు లక్ష్మయ్య కుటుంబం గత 6 రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు, వాళ్ళు గుడిశెలో ఉండడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, కోరేపు దుర్గయ్య తన పిల్లలతో తండ్రి మరణంతో వర్షంలో గుడిశెలో ఉండడం ఇబ్బందిగా ఉందని, గౌరవ నీయులైన వేములవాడ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది.శ్రీనివాస్ గారు వీరి కుటుంబానికి డబుల్ బెడ్రూం ఇచ్చి ఆదుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘము జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు కోరారు. వారు వారికి బియ్యం అందించి పరామర్శించడం జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షులు గాజుల పోశెట్టి, దప్పు శ్రీను, తెల్ల దేవరాజు, కుమార్, లక్ష్మన్, కోరేపు క్రాంతి,కోరేపుశ్రీనుకార్మికసంగం నాయకులు పాల్గొన్నారు

# సాంకేతికతతో నాణ్యమైన విద్యుత్ సరఫరా

ప్రజాపక్షం/ఆసిఫాబాద్ : అత్యుత్తమ సాంకేతికతతో వినియోగదారులకు నాణ్యమైన, మెరుగైన విద్యుత్ సరఫరా అందించడం జరుగుతుందని కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.వాసుదేవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సరఫరాలో అధునాతన సాంకేతిక పద్ధతులు అవలంభిస్తున్నామని, ఇందులో భాగంగా సైది,సైఫి అనే అంతరాయాలకు కొలమానంగా తీర్చిదిద్దడం జరిగిందని తెలిపారు. సగటు వినియోగదారుడికి కలిగే అంతరాయంపై రియల్ టైం డాదాను క్రోడీకరించి వాస్తవ గణాంకాల ఆధారంగా విశదీకరించి సత్వర చర్యలు తీసుకొని విద్యుత్ అంతరాయాలు కనిష్ట స్థాయికి తీసుకురావడం జరిగిందని తెలిపారు. వినియోగదారుల పనులు ఆలస్యం కాకుండా సకాలంలో పూర్తి అవకావడానికి ప్రవేశపెట్టిన ఈ స్టోర్ విధానం ద్వారా ప్రక్రియ మొత్తం ఆన్‌లైన్లో జరుగుతుందని, దీనితో క్షేత్రస్థాయి సిబ్బంది సమయం ఆదా అవుతుందని, త్వరితగతిన పనులు పూర్తి అవుతాయని తెఇపారు.కలెక్షన్, అంతరాయాలు, ఫిర్యాదుల వివరాలు కమాండ్ కంట్రోల్‌లోగా ఒకటే చోట ప్రతి ఒక్క పూర్తి సమాచారాన్ని తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

## ప్రజాసేవ కోసం మా కుటుంబం ముందుంటుంది

ప్రజాపక్షం/వేములవాడ : ప్రజాసేవ కోసం తమ కుటుంబం ఎప్పుడు ముందుంటుందని ప్యాక్స్ చైర్మన్, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతిరెడ్డి అన్నారు. శాత్రాజుపల్లి వార్డులో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఏనుగు తిరుపతిరెడ్డిని ఘనంగా సన్మానించారు. కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ కావడం సంతోషకరమని రెడ్డి సంఘం సభ్యులు కొనియాడారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రజాసేవలో తమ కుటుంబం ముందుంటుందని, ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. గత కొద్ది సంవత్సరాలుగా తమ కుటుంబానికి రైతులతో, ప్రజలతో విడదీయని సంబంధాలు ఉన్నాయన్నారు. సన్మానించిన రెడ్డి సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సుభాష్ యూత్ సభ్యులు ఏనుగు తిరుపతిరెడ్డినిశాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు

# స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం..



ప్రజాపక్షం/లోకేశ్వరం;మండలం వ్యాప్తంగా స్వచ్ఛధనం పచ్చదనం మండలంలోని ఆయా గ్రామాలతో పాటు రాజుర గ్రామంలోని జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవగాహన చేస్తుందని పరిసరాల పరిశుభ్రతపై డిపిఎం విజయలక్ష్మి ఏపీఎం ఆర్న భాయి,ఏపీఎం మల్లేష్,ఐకెపి సిబ్బందితో గ్రామంలోని వీధుల గుండా తిరుగుతూ గ్రామంలో మురికి నీరు ఉండకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎప్పటికప్పుడు చెత్త తీసుకోవాలని అధికారులు తెలియజేశారు.చికెన్ గున్యా,డెంగ్యూ,మలేరియా వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగాఉండి జాగ్రత్తలు పాటించాలని పలు సూచనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీసీమహేందర్,సిఏలుదివ్య,మధురాణి,అన్నపూర్ణ,ఆశ వర్కర్లు,అంగన్వాడీ టీచర్లు ఐకెపి మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలో పోషణ పక్షం



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నగరంలోని సప్తగిరి కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణమాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి మాట్లాడుతూ బరువు తక్కువగా ఉన్న చిన్నారులకు ఇవ్వాల్సిన అదనపు ఆహారం గురించి తల్లులకు తెలియజేశారు. ఎప్పటికప్పుడు పిల్లల బరువు, ఎత్తు తూచి తల్లిదండ్రులకు తెలియజేయాలని అంగన్‌వాడీ టీచర్లను ఆదేశించారు. పిహెచ్‌సి వైద్యురాలు అఖిల మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. నిర్ణీత సమయం ప్రకారం ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని గర్భిణీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లావణ్య, హెల్త్ సూపర్‌వైజర్ సాగర్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ స్వప్న, అంగన్‌వాడీ టీచర్ హరిప్రియ పాల్గొన్నారు.

# గ్రామాన్ని సందర్శించిన తహసీల్దార్



ప్రజాపక్షం/జన్నారం : జన్నారం మండలంలోని చింతగూడ గ్రామ పంచాయతీలో బుధవారం స్థానిక తహసీల్దార్ మనోహర్ రెడ్డి, ఎంపిడిఒ శశికళ సందర్శించారు. గ్రామంలో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకుని గ్రామ పంచాయతీ అధికారులకు పలు సూచనలు చేశారు. భారీ వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మురికి కాలువలలో చెత్త చేయవద్దని కోరారు. మురికి కాలువలు, నాలాలు, గుంతలలో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. అనంతరం గ్రామంలోని పల్లె ప్రకృతి వనం సందర్శించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ , ఎంపిడిఒలతో పాటు గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గోదావరి తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగాఉండాలని కోరుట్ల నియోజకవర్గఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఈ సందర్భంగా బుదవారం మొగిలిపేట గ్రామంలో గోదావరి ఉధృతిని స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. మత్స్యకారులు, గొల్ల బర్ల కాపరులు గోదావరి నదిలోకి వెళ్లకుండాజాగ్రత్త పాటించాలని, ప్రభుత్వంకూడాఅధికారులనుఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు నల్ల బాపురెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు గొల్కొండ రమేష్, వరద సురేష్, నాగార్జునరెడ్డి,స్థానికకాంగ్రెస్‌నాయకులు ఉన్నారు.

## జువ్వాడి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మండలంలోని సిరిపూర్ గ్రామానికి చెందిన బిజెపి మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి ఓల్లెపు గంగు బుధవారం జువ్వాడి నర్సింగ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు మెట్‌పల్లిలోని పార్టీ కార్యాలయంలో ఆమెకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు గంగు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి, సోమ నాగార్జున్ రెడ్డి, పెంట శ్రీనివాస్, నల్ల శ్రీనివాస్‌ఉన్నారు.

## ఎస్ఐలకు సన్మానం



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్:** కాగజ్‌నగర్ పట్టణ టౌన్ సోలీస్ స్టేషన్‌లో నూతనంగా బదిలీపై వచ్చిన ఎస్ఐ దీకొండ రమేష్, సుధాకర్‌లను విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వారిని అభినందించి వారికి పూలమాలలతో ఆహ్వానించి, శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఎం.జయదేవ అబ్రహం, కార్యదర్శి శివ ప్రసాద్, వైఎస్ఆర్ మూర్తి, బి.నర్సయ్య, షేక్ మహబూబ్, కె.నర్సయ్య, అన్వర్ అహ్మద్, జిల్లా బాధ్యతులు ఎం.సుభాష్, కె.పురుషోత్తం కుమార్, సీతారాం, యు.నారాయణ పాల్గొన్నారు.

## తహసీల్దార్‌గా పదోన్నతి


**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** మండలంలో నాయబ్ తహసీల్దార్‌గా విధులు నిర్వర్తించిన వరలక్ష్మి కి తాజాగా తహసీల్దార్‌గా పదోన్నతి పొందింది. ఈ సంధర్బంగా విధులు నిర్వహిస్తున్న రాణితో పాటు కార్యాలయ సిబ్బంది వరలక్ష్మి నిశాలువాతోఘనంగాసత్కరించారు.

# ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు అభినందన



**ప్రజాపక్షం/ఎండపల్లి :** ఎండపల్లి మండలంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎన్. నరేష్ కుమార్ ఎస్జిటీ ప్రాథమిక పాఠశాల గుల్లకోట పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం అభినందించారు. గురుపూజోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా విద్యాశాఖ ద్వారా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేయబడిన గుల్లకోట ప్రాథమిక పాఠశాల సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు ఎన్. నరేష్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి మాట్లాడుతూ ఉత్తమ పనితీరుతో అంకిత భావంతో నిరంతర అధ్యయనంతో నాణ్యమైన విద్యా భోధనతో తనకంటూ ప్రత్యేక శైలితో పని చేస్తూ ఉత్తమ ఉపాధ్యాయ బృందం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ తల్లిదండ్రులు, విద్యార్థుల తరుపున హృదయపూర్వక అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతున్నామని ఉత్తమమైన వృత్తి నైపుణ్యాలతో అంకిత భావంతో ముమ్ముందు మరెన్నో అవార్డులు పొందాలని కోరుకుంటున్నామని చందూరి రాజిరెడ్డి ప్రధానోపాధ్యాయులు, ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, ఉపాధ్యాయ బృందం రమాదేవి, మాలతి, శిరీష, కృష్ణారెడ్డి, ప్రశాంత్, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# హై స్కూల్ లో కంప్యూటర్ చోరి



**ప్రజాపక్షం/ఎడపల్లి:** భారీ వర్షాలతో పాఠశాలలకు సెలవులు ఉన్న నేపథ్యంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరికి పాల్పడి ఓ కంప్యూటర్ ను ఎత్తుకెల్లిన ఘటన ఎడపల్లి మండలం మంగల్పాహడ్ హై స్కూల్ లో చోటుచేసుకుంది. గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నందున పాఠశాలలకు సెలవులు ఇచ్చారు. దీంతో దొంగలకు మార్గం సుగమమైంది. పాఠశాల గేటు తాళాలు, కంప్యూటర్ గది తాళాలు పగలగొట్టి కంప్యూటర్ గదిలోకి చొరబడి 5కంప్యూటర్ లలో నుంచి సుమారు 40వేల రూపాయల వ ఇలువ గలో కంప్యూటర్ ను ఎత్తుకెళ్లారు. ఈ విషయమై పాఠశాల ఇన్‌ఛార్జి హెడ్మాస్టర్ వెంకటేష్ ఎడపల్లి పో లీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. గతంలో సైతం దసరా సెలవుల్లో ఆకతాయిలు స్కూళ్లో చొరబడి ఆట వస్తువులను దొంగిలించారని తెలిపారు. పాఠశాల గ్రామ శివారులో ఉండటంతో దొంగలు ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారని వారు తెలిపారు. పాఠశాల గ్రామ శివారులో ఉండటంతో దొంగలు ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారని వారు తెలిపారు. ఇకనైనా పోలీస్ శాఖ గ్రామస్తులు దీనిపై దృష్టి సారించాలని వారు కోరారు.

# జ్వరంతో మృతిచెందిన బాలిక కుటుంబానికి రక్త పరీక్షలు



**ప్రజాపక్షం/ సిర్పూర్ (టి) :** మండలంలోని వెంకట్రావ్‌పేట్ గ్రామానికి చెందిన దంద్రే గంగోత్రి అనే బాలికల మంగళవారం జ్వరంతో మృతిచెందడం జరిగింది. జిల్లా కలెక్టర ఆదేశాల మేరకు జిల్లా వైద్యాధికారి తుకారాం భట్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి కుటుంబ సభ్యులకు రక్త పరీక్షలు చేసినట్లు ఆయన తెలిపారు. మండల కేంద్రంలోని హైస్కూల్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న గంగోత్రి పాఠశాలలో ఎలా ఉండేదని ఇంచార్జి జిల్లా విద్యాధికారితో దయబాబు , మండల విద్యాధికారి గడ్డం బిక్షపతితో కలిసి పాఠశాలలో హాజరు పట్టికను పరిశీలించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ రక్త నమూనాలను పరీక్షల నిమిత్తం పంపించడం జరిగిందని డెంగితో చనిపోయిందని ఎలాంటి వాస్తవాలు లేవని జ్వరంతో చనిపోయిందని, త్వరలో కుటుంబ సభ్యుల రక్త పరీక్షలు రాగానే పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. ఇప్పటి వరకు మండలంలో ఒక్క డెంగి కేసు కూడా లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, డాక్టర్ నవత, ఎంపిడిఒ సత్యనారాయణ, మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గోదాములను పరిశీలించిన అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని రైల్వే గేట్ సమీపాన ఉన్న పెగ్ గోదాము లను పెద్దపల్లి అసిస్టెంట్ లేబర్ అధికారిని హేమలత బుధవారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ మున్సిపల్ లో ఉన్న కరీంనగర్ పెగ్గ గోదాము లలో బీహార్ కార్మికులు పనిచేస్తున్నారని వారికి గోదాముల యజమానులు ఎటువంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు. గత నెలలో ప్రమాదవశాత్తు మరణించిన నీతు కుమార్ కు ప్రభుత్వం నుండి రావలసిన బెనిఫిట్స్ వాటిపై విచారణ జరిపామని తెలిపారు. అనంతరం బీహార్ కార్మికులతో మాట్లాడారు. వారికి యజమాన్యం ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారని వారిని అడిగి తెలుసుకున్నారు. కార్మికులు అందరికీ అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని యజమాన్యం కు సూచించామన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు బొంకూరి కైలాసం లతోపాటు పాల్గొన్నారు.

## కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలి

**ప్రజాపక్షం/ సిర్పూర్ (టి):** సిర్పూర్ (టి) మండలంలో మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కార్మికులు బుధవారం రోజున సమ్మెకు పిలుపునిచ్చారు. ఎనిమిది నెలల నుండి జీతాలు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని అయినా గ్రామ పంచాయతీ పరిధిలోని పరిశుభ్రతను కాపాడుతూ ప్రతీ రోజు పరిశుభ్రంగా ఉంచే గ్రామ పంచాయతీలో విధుల్లో పాల్గొంటూనే ఉన్నాం కాని మా బాధలు పై అధికారులు విన్నవించ నెల మీద జీతాలు ఇచ్చే విధంగా చూడాలని ఎనిమిది నెలల బకాయిలు మొత్తం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ధర్నాలో పాల్గొన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో నగేష్, రమేష్, రాహుల్, సుజాత, దుర్గమ్మ, రాజమ్మ, చింటూ, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వెడల్పులో ఇండ్లు పోకుండా చూడండి



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నూతనంగా ఏర్పడిన మహ్మద్‌నగర్ మండలకేంద్రంలో 765/డి జాతీయ రహదారి రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా మండలకేంద్రంలోని తమ వ్యాపార సముదాయాలు, దుకాణాలు, ఇండ్లు కోల్పోతున్నామని, ఇండ్లు, వ్యాపార సముదాయాలు పోకుండా చూడాలని కోరుతూ మహ్మద్‌నగర్ గ్రామస్థులు బుధవారం సబ్ కలెక్టర్ కిరణ్మయికి వినతిపత్రం సమర్పించారు. రోడ్డు వెడల్పు పనులతో తాము నష్టపోకుండా చర్యలు చేపట్టి కేవలం రోడ్డుకు ఇరువైపులా 50 ఫీట్ల మేర రోడ్డు పనులు కొనసాగుతున్నాయని, మండలకేంద్రంలో 5 ఫీట్ల వెడల్పును తగ్గించి సెంట్రల్ లైటింగ్ పనులతో పాటు రోడ్డుకు ఇరువైపులా మురికి కాలువల నిర్మాణం చేపట్టి మండలకేంద్ర ప్రజలకు ఇబ్బందులు లేకుండా సబ్‌కలెక్టర్‌కు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా కొత్త వంతెన ప్రారంభ ఏర్పాట్లు



**ప్రజాపక్షం/రామడుగు:** మండల కేంద్రంలోని వాగుపై రూ.7.90 కోట్లతో నిర్మించిన కొత్త బ్రిడ్జి ప్రారంభ ఏర్పాట్లు బుధవారం ముమ్మరంగా జరిగాయి. ఈ నేపథ్యంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గురువారం జరిగే బ్రిడ్జి ప్రారంభోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు. గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల మూలంగా పాత బ్రిడ్జి పూర్తిగా దెబ్బతినడంతో కొత్త బ్రిడ్జిని ప్రారంభించి ప్రజలకు రవాణా సౌకర్యాలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లను దగ్గరుండి చేయించారు. ఎన్నో ఏళ్లుగా మండలంలో కొత్త బ్రిడ్జి కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు ఊరట కలిగింది. ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రధాన సమస్య బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు రవాణా సౌకర్యాలు కల్పిస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హామీ ఇచ్చి ఎనిమిది నెలల్లోపే పూర్తి చేస్తుండడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు.

## నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** ఈ నెల ఏడవ తేదినా ప్రారంభమయ్యే వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ప్రతి ఒక్కరు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మెట్‌పల్లి డిఎస్పీ ఉమామహేశ్వర్ రావు అన్నారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో ఎస్సై పబ్బ కిరణ్ ఆధ్వర్యంలో గణపతి మండపాల నిర్వాహకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశానికి సిఐ నిరంజన్ రెడ్డితో కలిసి హజరయ్యారు. వినాయక మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకుని పోలీసులకు సహకరించాలన్నారు. నవరాత్రుల్లో డిజెలకు అనుమతులు లేదని, నిబంధనలను అతిక్రమించి వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిఎస్పీ ఉమామహేశ్వర్ రావు, సిఐ నిరంజన్ రెడ్డి, ఎస్సై కిరణ్, పోలీస్ సిబ్బంది గణేష్ మండపాల నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

# మూలవాగుపై హైలెవల్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలి

**ప్రజాపక్షం / కోనరావుపేట :** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి, వట్టిమల్ల, కొండాపూర్ తదితర గ్రామాల్లో మూలవాగుపై తెగిపోయినలో లెవల్ వంతెనలను, నష్టపోయిన పంట పొలాలను వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ చల్మెడ లక్ష్మి నర్సింహా రావు పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మూలవాగు పరివాహనక గ్రామాలలో పెంటు వాగు, మూలవాగులు పొంగిపొర్లడంతో పలు చోట్ల రోడ్లు తెగి గ్రామస్థులకు రాకపోకలకు ఇబ్బంది నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న చల్మెడ లక్ష్మి నర్సింహారావు వెంటనే జలమయమైన ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూలవాగుపై వట్టిమల్ల, నిమ్మపల్లి, బావుసాయిపేట, వెంకట్రావుపేట, మామిడిపల్లి, నిజా



మాబాద్ పెంటివాగుపై స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్‌తో 52కోట్ల నిధులు మంజూరు చేయించడం జరిగిందని, పనులు చేయడానికి కాంట్రాక్టర్ కూడా రావడం జరిగిందని ఎలక్షన్లు రావడంతో బిఆర్ఎస్ ప్రభుత్వం నుండి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని, ఇప్పటికి 9నెలలు అవుతున్నా హై లెవల్ బ్రిడ్జిల నిర్మాణానికి మంజూరు అయిన నిధులు ఏమాయ్యాయో చెప్పడం లేదని, ఇంతవరకు పనులు మొదలుపెట్టడం లేదని ఇప్పటివరకు పనులు మొదలు పెడితే వచ్చే వానా కాలం ఇలాంటి ఇబ్బందులు వచ్చే కావని మూలవాగు పరివాహక ప్రాంతాల ప్రజలకు పర్మనెంట్‌గా రాకపోకలకు ఇబ్బంది తలెత్తకుండా ఉండేదన్నారు. మూలవాగుపై బ్రిడ్జిల నిర్మాణాలు ఎందుకు ఆగాయో ప్రజలకు స్పష్టత ఇవ్వాలని, ఇప్పటికైనా హై లెవల్ వంతెన వెంటనే నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇక్కడ సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, మండల అధ్యక్షుడు దేవయ్య, సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, కదిరె శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, మిర్యాల ప్రభాకర్, మాజీ ఎంపిపి చంద్రయ్య గౌడ్, ప్రతాపరెడ్డి, మ్యాకల ఎల్లయ్య, వంగపల్లి శ్రీనివాస్, రాములు, మోహన్, శివ తేజ తదితరులు ఉన్నారు.

# వరద నీరు ఇండ్లలోకి వస్తున్నాయి... కల్వర్టు ఎత్తు పెంచండి



**ప్రజాపక్షం/లక్షెట్టిపేట :** కల్వర్టు ఇరుకుగా ఉండడంతో ఏ చిన్న వర్షం పడ్డ వర్షపు నీల్లు ఇళ్లలోకి వస్తున్నాయని మండలంలోని అంకత్ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని శాంతపూర్ కాలనీవాసులు వాపోయారు. మూడు, నాలుగు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మెయిన్ రోడ్డు నుండి ఊళ్లోకి వెళ్లే రోడ్డుకు అడ్డంగా ఉన్న కల్వర్టు ఇరుకుగా ఉండడంతో రవదనీళ్లు రోడ్డుమీద పారి ఇళ్లలోకి వస్తున్నాయని ఈ కల్వర్టు ఎత్తు పెంచి వరదనీళ్లు ఇళ్లలోకి రాకుండా చర్యలు తీసుకోవాలని అదే విధంగా శాంతపూర్ బస్ స్టాప్ వద్ద ఒక బస్ సెల్టర్ నిర్మాణం చేపట్టి ప్రయాణికులకు రోజు స్కూల్‌కు వెళ్లే పిల్లలకు సౌకర్యవంతంగా ఉంటుందని బుధవారం నీళ్లలో నిలబడి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో లింగపెల్లి వెంకటేష్, సాతరాజి శ్రీనివాస్, చొప్పదండి మల్లేష్, ఆవునూరి బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ అభియాన్



**ప్రజాపక్షం/చొప్పదండి:**చొప్పదండి మండలంలోని ఆర్నకొండ గ్రామంలో అంగన్‌వాడీ సబ్ సెంటర్‌లో ఐసిడిఎస్ ప్రాజెక్టు గంగాధర ఆధ్వర్యంలో పోషణ మాసంలో భాగంగా గ్రామ పోషణ ఆరోగ్యదినం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పిల్లల బరువులు, ఎత్తులు తీసి వైద్య పరీక్షలు చేయించి తల్లులకు పోషకోహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏసిడిపిఓ నరసింగరాణి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీదేవి, ఏఎన్ఎం లక్ష్మి , అరుణ, ఆశాలు, పిల్లల తల్లులున్నారు

# హైలెవల్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/చిగురుమామిడి:**గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చిగురుమామిడి మండలంలోని 17 గ్రామాల్లో నిండిన చెరువులు, కుంటలు మత్తడి దూకుతున్నాయి. ఇందుర్తి సంఘజీవపేట చెరువు మునుపెన్నడూ లేని విధంగా మత్తడి దూకడంతో పాటు ఇందుర్తి కోహెడ మెయిన్ రోడ్డుపై ఉన్న బ్రిడ్జిపై నుంచి ఎల్లమ్మ వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ప్రతి ఏటా ఈ బ్రిడ్జిపై రాకపోకలకు అంతరాయం జరుగుతోందని, వెంటనే ఈ మెయిర్ రోడ్డుపై ఉన్న బ్రిడ్జిపై హైలెవెల్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్‌కు లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, సీనియర్ జర్నలిస్టు గాదె రఘునాథరెడ్డితో పాటు గ్రామస్తులు కోరుతున్నారు. వర్షధాటికి మండలంలోని పలు గ్రామాల్లో ఇండ్లు నేలమట్టమయ్యాయి. కొన్ని చోట్ల వరద నీరు భారీగా రావడంతో ఇండ్లతో పాటు పంటకు నష్టం



జరిగింది. ఇందుర్తి చిగురుమామిడి తదితర గ్రామాల్లో వరద నీరు ఇండ్లలోకి రావడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామాల్లో పోలీసు అధికారులు, స్థానిక తహసీల్దార్ రమేష్, ఎస్సై బండి రాజేష్‌లు వారి సిబ్బందితో వరదను పరిశీలించారు. అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు వెళ్లకూడదని తెలుపుతూ ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు.

# ఉపాధి హామీ ఎపిఒగా బాధ్యతలు స్వీకరణ



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ ఏ పి వో గా విధులు నిర్వహించిన దయమని మెటర్నటి సెలవులు తీసుకొని వెళ్లడంతో ఆమె స్థానంలో కమాన్‌పూర్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏ పి వో గా విధులు నిర్వహిస్తున్న ఎం. లావణ్యకు జిల్లా అధికారులు ముత్తారం మండలానికి అదనపు బాధ్యతలు ఇవ్వడంతో ఈ మేరకు బుధవారం ముత్తారం ఎంపీడీవో కార్యాలయంలో లావణ్య బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముత్తారం మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లోని ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించి ఉపాధి కల్పిస్తామని అన్నారు. మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ కూలీల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని ఎంపీవో తెలిపారు.

# కలెక్టరుకు వినతిపత్రం అందజేత

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలలో గత కొన్ని సంవత్సరాలుగా పార్ట్ టైం, ఔట్ సోర్సింగ్ సిబ్బందిగా సేవలందిస్తున్న వారిని ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా విధుల నుండి తప్పించడం పట్ల బుధవారం జిల్లా కేంద్రంలో ఆందోళనలు చేపట్టారు. పెద్దపల్లి కలక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఔట్ సోర్సింగ్ సిబ్బంది తొలగింపు నిర్ణయాన్ని విరమించుకుని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని నినాదాలు చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతిపత్రం అందజేశారు. అధికారుల మనసు మార్చి తాము విధుల్లో కొనసాగేలా చేయాలని పార్ట్ టైం, అవుట్ సోర్సింగ్ సిబ్బంది పెద్దపల్లి బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కొన్ని సంవత్సరాలుగా రెగ్యులర్ ఉద్యోగుల వలె విద్యార్థులకు సేవలందిస్తూ కష్టపడుతున్నామని, విద్యా సంవత్సరం మధ్యలో తమని విధులు నుండి తీసివేయడం బాధాకర



మని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం నిర్ణయంతో మా జీవితాలు రోడ్డు పాలయ్యాయని, మానవతా దృక్పథంతో వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అరవింద్, సురేష్, రమేష్, శ్రీనివాస్, రవీందర్, ఆనంద్, లింగయ్య, రామకృష్ణారెడ్డి, ఏ. శ్రీనివాస్, రాజమౌళి, సంతోష్, ధర్మాచారి, ఎం.శ్రీనివాస్, దేవదాసు, రాజేష్, అనిల్, లింగయ్య, మల్లేష్, పాల్గొన్నారు.

# సెల్‌ఫోను పోతే ఫిర్యాదు చేయండి




**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** మొబైల్ ఫోన్ చోరికి గురైతే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఈస్‌గాం ఎస్ఐ రామన్‌కుమార్ అన్నారు. సిఇఐఆర్ టెక్నాలజీ ద్వారా తిరిగి మొబైల్ ఫోన్ ఎక్కడ ఉందో గుర్తించవచ్చని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి మొబైల్ ఫోన్ రికవరి చేయడంతో ప్రతిభ కనబర్చిన కానిస్టేబుల్ నయీంను ఎస్ఐ ప్రత్యేకంగా అభినందించారు. బుధవారం ఈస్‌గాం పోలీస్ స్టేషన్‌లో చోరికి గురైన సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని కాగజ్‌నగర్‌కు చెందిన కృష్ణంరాజు గౌడ్‌కు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామన్‌కుమార్ మాట్లాడుతూ బాధితుడు కృష్ణంరాజు గౌడ్ ఈస్‌గాం వెళ్లే క్రమంలో మార్గ మధ్యలో తన సెల్‌ఫోన్ పోవడం వల్ల ఈస్‌గాం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సిఇఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి బాధితుడికి అప్పగించడం జరిగిందని తెలిపారు. మొబైల్ పోయినా లేదా దొంగిలించబడిన త్వరగా స్పందించి సిఇఐఆర్ పోర్టల్ నందు ఫిర్యాదు నమోదు చేస్తే మొబైల్ ట్రేస్ అవడానికి ఎక్కువ అవకాశం ఉంటుందని తెలిపారు.

# రాజకీయపార్టీలతో సమావేశం



**ప్రజాపక్షం/శంకరపట్నం:**మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బత్తుల భాస్కర్ బుధవారం రాజకీయ పార్టీ నాయకులతో ఓటరు జాబితాపై సమావేశం నిర్వహించారు.ఓటరు జాబితాలో తప్పులుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి గ్రామాల్లో ఓటు హక్కును కల్పించాలన్నారు. కుటుంబ సభ్యులు మొత్తం ఓటర్ల జాబితా వరుస సంఖ్యలో ఉండాలని రాజకీయ పార్టీల నాయకులు తహసీల్దార్‌కు విన్నవించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు బొజ్జ చంద్రమౌళి, టిడిపి మండల అధ్యక్షుడు ఎండి ఆరిఫ్, బిఆర్ఎస్ నాయకుడు గుర్రం శ్రీకాంత్ లున్నారు.

# ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**ప్రజాపక్షం /రామగిరి :** రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విధులు నిర్వహిస్తూ ఇటీవల జరిగిన బదిలీలలో వివిధ పాఠశాలలకు బదిలీ అయిన ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం నిర్వహించి వారిని విద్యార్థులు, గ్రామస్థులు, పాఠశాల ఉపాధ్యాయులు శాలువాలు, జ్ఞాపికలు, పూల దండలతో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బదిలీ అయిన యం.సుమలత, సిహెచ్.శైలజ,యస్.నంబయ్య, యం.సంపత్ రెడ్డి ఉపాధ్యాయులను తమకు పాఠశాలతో, విద్యార్థులతో, ఉపాధ్యాయులతో, గ్రామస్తులతో ఉన్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు.ఉపాధ్యాయులు మాట్లాడుతూ బదిలీలు అనేవి సహజమని కానీ విద్యార్థి, ఉపాధ్యాయుల బంధం శాశ్వతంగా కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు , గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు, విద్యార్థులు బదిలీ అయిన ఉపాధ్యాయులు తమ పాఠశాలకు అందించిన సేవలను ఘనంగా కీర్తించి, వారు భవిష్యత్తులో ఉద్యోగ బాధ్యతల నిర్వహ



ణలో ఇంకా మంచి పేరు తెచ్చుకోవాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానాచార్యులు టి.శోభన్ రావు, ఉపాధ్యాయులు జే.సత్యనారాయణ, డి.వనజ, కే.సత్యవతి, ఏ.రవి, జి.సత్యనారాయణ, కే.వెంకటేశం, జి.దేవేందర్,యం.శంకర్, కే.సతీష్, యం.సుధాకర్, తో పాటు కొలిపాక సారయ్య, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# పంటలు నష్టపోకుండా జాగ్రతలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/ఎడపల్లి:**రైతుల పంటలు నష్టపోకుండా ఇరిగేషన్ అధికారులు తగు జాగ్రతలు తీసుకోవాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులు, చెరువులు, కుంటలను బుధవారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. ముందుగా కుర్నాపల్లి శివారులోని బాలమ్మ వాగు దగ్గర లో లెవెల్ వంతెన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. మల్కాపూర్ వద్ద అమృత ధార చెరువును పరిశీలించారు. అలీసాగర్ గేట్ల ద్వారా నీటిని విడుదల చేయడంతో కింద ఉన్న పంటలు మునిగిపోతున్నాయని రైతులు ఆయన దృష్టికి తీసుకపోగా స్పందించిన ఎమ్మెల్యే అలీ సాగర్ రిజర్వాయర్ ఒక గేటును మూసివేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వర్షాల కారణంగా దెబ్బతిన్న కాలువల సైడ్ వాల్స్ తక్షణమే మరమ్మతులు చేయిస్తామన్నారు. ఎడపల్లి పులి చెరువు మరమ్మతులకు అధికారులను పంపి అంచనాలు వేయిస్తామన్నారు. ఎడపల్లి జైతాపూర్ గ్రామ రైతులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకపోయారు. రైతులు అధైర్య పడవద్దని, ఇబ్రహీంపూర్ శివారుకు పంట పొల ఆల వద్దకు రాక పోకలు సాగించేందుకు వాగు వద్ద వంతెన నిర్మాణానికి చ ర్యలు తీసుకుంటానని ఆయన హామీనిచ్చారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకారాల సంఘం అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, నాయకులు పులి శ్రీనివాస్, బిల్ల రామ్మోహన్, నారాయణ చౌదరి, కృష్ణారావు, లింగం, ఎల్లయ్య యాదవ్, భాస్కర్ రెడ్డి, శంకర్, మోహన్ రెడ్డి, నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు, రైతులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం /ఎండపల్లి :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామానికి చెందిన బిజెపి మండల యూత్ నాయకులు గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు మూల ప్రశాంత్ తెలుపుతూ మండలంలో సెప్టెంబర్ 5వ తేది నుండి తలపెట్టిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ భావజాలం కార్యకర్తలకు కమలం బలం కార్యకర్త అందరూ కలిసికట్టుగా పని చేసి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సహకరించాలని ప్రజలంతా పార్టీ సభ్యత్వం కోసం నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా మూల ప్రశాంత్ కోరారు.

# నూతన బాధ్యతలు చేపట్టిన టౌన్ సిఐ

**ప్రజాపక్షం/బోధన్:**బోధన్ పట్టణ సిఐగా వెంకటనారాయణ బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆయన నిజామాబాద్ ట్రాఫిక్ సిఐగా విధులు నిర్వహించి, బోధన్ పట్టణంకు బదిలీపై వచ్చారు. బోధన్ పట్టణ సీఐ గా విధులు నిర్వహించిన వీరయ్య నిజామాబాద్ ట్రాఫిక్ సీఐగా బదిలీపై వెళ్లారు.

# సరైన వివరాలు నమోదు చేయాలి



**ప్రజాపక్షం/బుగ్గారం:** ప్రధానోపాధ్యాయులు ఆయా పాఠశాలకు చెందిన ఖచ్చితమైన వివరాలను యూడైస్ ప్లస్‌లో నమోదు చేయాలని మండల విద్యాధికారి గంగాధర్ సూచించారు. బుధవారం బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు మోహన్ రెడ్డి, డిసిఎఫ్(డాటా క్యాప్చర్ ఫార్మట్) ఎలా నింపాలి అనే దానిపై ప్రధానోపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, సిఆర్‌పి పురుషోత్తం, ఎంఐఎస్‌రాజేష్ఐఈఆర్‌పిసమతపాల్గొన్నారు.

# యువకుడు మృతి

**ప్రజాపక్షం/పిట్లం:** పిట్లం మండలకేంద్రంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడిపోవడంతో బైకు నడుపుతున్న వ్యక్తి మృతి చెందిన ఘటన పిట్లం మండలకేంద్రంలో బుధవారం చోటు చేసుకుంది. పిట్లం మండలకేంద్రానికి చెందిన విభూతి ప్రవీణ్, కృష్ణ అనే ఇద్దరు స్నేహితులు ద్విచక్ర వాహనంపై జాతీయ రహదారి గుండా వెలమలకుంట ప్రాంతం వైపు వెళ్తుండగా వీరు నడుపుతున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి ప్రమాదానికి గురైందని, ఈ ప్రమాదంలో ప్రవీణ్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందగా కృష్ణకు గాయాలు కావడంతో అతన్ని పిట్లం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెళ్ళడించారు.

# దుకాణదారుల కేటాయింపుల్లో అక్రమాలు




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**కరీంనగర్ నగరపాలక సంస్థ స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వెనకాల 126 దుకాణాలు, శాతవాహన విశ్వవిద్యాలయ రహదారి పక్కన 25 దుకాణ షెడ్లు నిర్మించారని, ఈ దుకాణ షెటర్ల కేటాయింపుల్లో అక్రమ వసూళ్లకు పాల్పడ్డారని ఆరోపణలు వినిపిస్తున్నందున వెంటనే సమగ్ర విచారణ జరిపి అక్రమార్కులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బిఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పప్పుల సురేష్ డిమాండ్ చేశారు. బుధవారం కరీంనగర్‌లోని బిఎంఎస్ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కరీంనగర్ నగరపాలకసంస్థ పరిధిలో వీధి వ్యాపారుల కోసం స్మార్ట్ సిటీ నిధులతో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద , శాతవాహన యూనివర్సిటీ కలిపి 150 షట్టర్ల నిర్మాణం జరిపారన్నారు. నగరపాలక, రెవెన్యూ అధికారులు దుకాణ కేటాయింపు కోసం ధరఖాస్తులను ఆహ్వానిస్తే 150 దుకాణాలకు గాను 1092 మంది ధరఖాస్తు చేసుకున్నారన్నారు. దీన్ని ఆసరాగా చేసుకున్న కొంతమంది దళారులు వీధి వ్యాపారుల నుంచి రూ.25 వేల నుంచి రూ.50 వేల వరకు వసూలు చేశారని ఆరోపించారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి అక్రమ వసూళ్లకు పాల్పడ్డ వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుని డబ్బులు రికవరీ చేసి వీధి వ్యాపారులకు అందజేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిఎంఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.దుకాణషట్టర్లకేటాయింపుపైరవీలకు తావు లేకుండా అర్హులకు మాత్రమే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో స్ట్రీట్ వెండర్ జిల్లా నాయకులు నక్క అరుణ్, తొర్తి శ్రీనివాస్, పసుల శ్రవణ్ తదితరులున్నారు.

# రిజర్వేషన్లను రద్దు చేసే కుట్ర




**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**ముస్లీంలకు మైనార్టీలకు 4శాతం రిజర్వేషన్లను రద్దు చేసే కుట్ర జరుగుతుందని ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ అన్నారు. బుధవారం జిలత్లా కేంద్రంలోని కొజ్జా కాలనీ ప్రైమ్ స్కూల్‌లో మైనార్టీ 4శాతం రిజర్వేషన్ సాధించి 30 సంవత్సరాల సంబరాల సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించామన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో అమలవుతున్న ముస్లీంలకు, మైనార్టీలకు 4శాతం రిజర్వేషన్లను రద్దు చేసే కుట్ర జరుగుతుందన్నారు. ఇది రద్దు చేయటం ప్రధాని మోడీకి కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు సాధ్యం కాదన్నారు. నివాస భవనాల నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే నిధులు విడుదల చేసి ముస్లీం మైనార్టీలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పిస్తోందన్నారు. ఈ రిజర్వేషన్ ద్వారా ముస్లీం మైనార్టీ యువకులు ఇంజనీర్లు డాక్టర్లు అయ్యారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసుల మాఫీకే ఢిల్లీకి గంగుల



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**గ్రానైట్ సంస్థకు సంబంధించిన డ్యూటీ ఎగవేసిన ఈడీ కేసు నుంచి బయటపడేందుకే మాజీ మంత్రి గంగుల కమలాకర్ బిజెపితో చెట్టాపట్టాల్ వేసుకుని తిరుగుతున్నారని కాంగ్రాస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్‌రావు ఆరోపించారు. అందుకోసమే వారానికోసారి ఢిల్లీకి వెళ్తున్నారని, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రాపకానకి పొర్లు దండాలు పెడుతున్నారని మండిపడ్డారు. కరీంనగర్‌లో వర్షాలతో ప్రజలు అవస్థలు పడుతుంటే అవేం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని గంగులకు సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు ఖమ్మంతో పాటు ఆయా జిల్లాల్లో ఎక్కడికక్కడ వరద బాధితులను ఆదుకుంటుంటే బిఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారి పేర్కొన్నారు. ఖమ్మంలో మాజీ మంత్రి పువ్వాడ, అతని అనుచరులు చెరువులు, కుంటలు, నాలాలు, బఫర్ జోన్లను ఆక్రమించడం వల్లే వరదలు ముంచేసాయని ఆరోపించారు.బిఆర్ఎస్ మాజీ మంత్రులు, నేతలు ఫోటోలకు ఫోజులు ఇచ్చేందుకు వెళ్లడంతో ప్రజలే దాడి చేశారని ఆరోపించారు. వరద బాధితుల కోసం నిరంతరం సాయం చేస్తున్న ప్రభుత్వంపైనే తిరిగి విమర్శలు చేయడం దారుణమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై గంగుల కమలాకర్ విష ప్రచారం చేయడం సరికాదన్నారు. బిఆర్ఎస్ పాలనలో భూ కబ్జాలు చేసిన నీచ సంస్కృతి గంగులది కాదా? అని ప్రశ్నించారు. తన అనుచరులకు ఇప్పటికే తగిన శాస్తి జరిగిందని, రాబోయే రోజుల్లో మరిన్ని పాపాలు బయటపడడం ఖాయమని ఆరోపించారు. కరీంనగర్ జిల్లాలోని హైడ్రా తరహాలో వ్యవస్థ త్వరలో రాబోతుందని హెచ్చరించారు. త్వరలోనే భూ కబ్జాల చిట్టా బయటపడుతుందని, దీంతో తగిన మూల్యం చెల్లించుకోవడం ఖాయమని పేర్కొన్నారు.

# వైద్యాధికారుల సర్వే



**ప్రజాపక్షం/ఎడపల్లి:**ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామంలో ఒకటవ వార్డులో నూతనంగా వెలిసిన కాలనీలో విషజ్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో వైద్యాధికారులు అప్రమత్తమయ్యారు. ఈ మేరకు బుధవారం మండల వైద్యాధికారి షాహిస్తా ఫిర్దౌస్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఇంటింటికి సర్వే చేపట్టి జ్వర పరీక్షలు నిర్వహించారు. జ్వరాలతో బాధపడుతున్న వారికి మందులను పంపిణీ చేశారు. అయితే కాలనీలో విషజ్వరాలు ప్రబలేందుకు కారణమైన పాడుబడ్డ బావిని పరిశీలించారు. బావిలో గ్రామంలోని చెత్తను వేయడాన్ని, కాలనీలో రోడ్లపై నీరు నిలిచిన వైనంపై ఆగ్రహించి పంచాయతీ సిబ్బంది సమాచారం అందించారు. దీంతో ఎంపీవో మన్మోహన్ శాస్త్రీ, సెక్రటరి ప్రేమ్ దాస్ అక్కడకు చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. విష జ్వరాలు ప్రబలకుండా ఉండాలంటే వెంటనే బావిలోని నీటిని నిల్వ లేకుండా చూడాలని, బావిలో ఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు. ప్రజలు సైతం పారిశుధ్యంపై దృష్టి సారించాలని అన్నారు. ఈ మేరకు ఎంపీఓ, సెక్రటరి రోడ్లపై నిలిచిన నీటిని తొలగించేందుకు చర్యలు చేపట్టారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలి

**ప్రజాపక్షం/ సిర్పూర్ (టి):** సిర్పూర్ (టి) మండలంలో మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కార్మికులు బుధవారం రోజున సమ్మెకు పిలుపునిచ్చారు.

ఎనిమిది నెలల నుండి జీతాలు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని అయినా గ్రామ పంచాయతీ పరిధిలోని పరిశుభ్రతను కాపాడుతూ ప్రతీ రోజు పరిశుభ్రంగా ఉంచే గ్రామ పంచాయతీలో విధుల్లో పాల్గొంటూనే ఉన్నాం కాని మా బాధలు పై అధికారులు విన్నవించ నెల మీద జీతాలు ఇచ్చే విధంగా చూడాలని ఎనిమిది నెలల బకాయిలు మొత్తం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ధర్నాలో పాల్గొన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో నగేష్, రమేష్, రాహుల్ , సుజాత, దుర్గమ్మ, రాజమ్మ , చింటూ, తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**ప్రజాపక్షం/మంథని:**బారీ వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉంటూ ప్రజలను అప్రమత్తం చేయాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. బుధవారం పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని గోదావరినది తీరాన్ని సందర్శించి వరద ఉదృతిని పరిశీలించారు. గోదావరినది వరద ఉదృతి, ప్రవాహ స్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు రోజులుగా కురుస్తున బారీ వర్షాలతో గోదావరినదికి వరద ఉదృతి పెరిగి నిండుకుండలా ప్రవహిస్తోందని అన్నారు. అధికార యంత్రాంగం ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడంతో పాటు వరద ఉదృతిని పర్యవేక్షించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ అదికారులు అప్రమత్తంగా ఉన్నారని, ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన స్పష్టం చేశారు. మహారాష్ట్రలో కురుస్తున్న బారీ వర్షాల కారణంగా రాష్ట్రంలోని ప్రాజెక్టులకు బారీగా వరద నీరు చేరి ఉదృతి పెరుగుతోందని, వరద ఉదృతిని అధికారులు ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ లోతట్టు ప్రాంత ప్రజలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. వరదల కారణంగా ఎలాంటి ఆస్తి ప్రాణ నష్టం జరుగకుండా అధికార యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. మంథని మున్సిపల్ పరిధిలో కాలువల్లో మురుకినీరు చెత్తచెదారంను వెంటనే తొలగించాలని ఆదేశించారు. వర్షాల కారణంగా దోమలు వృద్ది చెందిన సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు



అవగాహన కల్పించాలన్నారు. వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, విష జ్వరాలు ప్రబలే గ్రామాల్లో వైద్య శిభిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని అన్నారు. బారీ వర్షాల కారణంగా పంట నష్టంపై వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని, పంట నష్టం అంచనా వేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమా సురేష్‌రెడ్డి, నాయకులు ముస్కుల సురేందర్‌రెడ్డి, పోలు శివ, నర్సింగరావు, ఆకుల కిరణ్, జాగిరి సదానందం, పాపారావుతోపాటు ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది



**ప్రజాపక్షం/ చందుర్తి :** ఇందిరా మహిళా శక్తి పథకంతో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొట్టమొదటి యూనిట్‌ను చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో వెలుగు స్వయం స్వశక్తి సంఘం ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి నర్సింహ ఈవెంట్ మేనేజ్‌మెంట్, మర్రిగడ్డ గ్రామంలో మణిదీప స్వయం స్వశక్తి సంఘం ఆధ్వర్యంలో ఎంటర్‌ప్రైజెస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, వారికి కావాల్సిన ప్రోత్సాహకాలు అందిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొట్టమొదటి యూనిట్‌ను ప్రారంభించుకోవడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసే లక్ష్యంతో ముందుకు పోతున్నారని అన్నారు. ప్రతి ఏటా 20వేల కోట్లు వెచ్చించి బ్యాంకు ద్వారా మహిళల జీవన ఉపాధిని పెంపొందించే కార్యక్రమాన్ని చేపడుతూ మహిళా సాధికారత లక్ష్యంగా ముందుకు పోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కాంగ్రెస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



**ప్రజాపక్షం/ముధోల్** :గత 3రోజుల నుండి ముధోల్ మండలంలో కురిసిన భారీ వర్షాల కారణంగా పత్తి,సోయా,వరి పంటలు పూర్తిగా నీట మునగడంతో రైతులకు తీవ్ర నష్టం జరిగిందని ముధోల్ మాజీ జెడ్పిటీసీ లక్ష్మి నర్సాగౌడ్ అన్నారు.దీంతో రైతులు ఆందోళనలో ఉన్నారని అంతే కాకుండా నదీ పరివాహక ప్రాంతంలో పంటలు ముంపునకు గురి అవ్వడం జరిగిందని పేర్కొంన్నారు.చేనులో ఇసుక మెటలు కావడం జరిగింది.అధికారులు పంట నష్టం సర్వే చేయించి రైతులను ఆదుకోవాలని కోరడం జరిగింది.అంతే కాకుండా భారీ వర్షం కారణంగా కొన్ని గ్రామాల్లో పాత ఇండ్లు కూలిపోవడం జరిగింది.వారికీ వెంటనే పునరావాసం కల్పించాలని అధికారులను కోరారు.

# తెలంగాణ విద్యా కమిషన్ ఏర్పాటు హర్షణీయం



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్** :తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ లో విప్లవాత్మకమైన మార్పుటు తీసుకువచ్చే విధంగా విద్యా కమిషన్ ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామని తెలంగాణ పిఆర్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యటకారి సాయన్న,హరి ప్రసాద్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.రాష్ట్రంలోని విద్యా వ్యవస్థపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పూర్తి అవగాహన ఉంది.గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం అయినది.గత డిసెంబర్ లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే నూతన ఉపాధ్యాయుల నియామకం కోసం డీఎస్సీ నిర్వహణ,అమ్మ ఆదర్శపాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టడం ముదావహం.అదే విధంగా రాబోయే కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద,బడుగు బలహీనవర్గా విద్యార్థులు చదువు కోసం,విద్యా వ్యవస్థ పటిష్ఠతకు కు అవసరమయిన అన్ని చర్యలు చేపడుతుందని పీఆర్టీయూ తెలంగాణ నిర్మల్ జిల్లాశాఖ పక్షాన ఆశాభావం వ్యక్తం చేస్తున్నాము.

# విటిసి ఐడి కార్డులు అందజేయాలి



**ప్రజా పక్షం/రామగిరి :** రామగుండం ఆర్.జి 3 ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు వీటీసీ ఐడి కార్డు అందజేయాలని అలాగే అండర్ గ్రౌండ్ మైన్ నుండి ఓసీలో డ్యూటీలు వేయడాన్ని రద్దు చేయాలని కోరుతూ బుధవారం సెక్యూరిటీ ఎస్ఎస్ఓ షబీరుద్దీన్ కు సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న వినతి పత్రం అందజేశారు.ఆర్జి 3 ప్రైవేటు సెక్యూరిటీ కార్మికులకు నేటికీ మెడికల్ వీటీసీ ట్రైనింగ్ చేసిన అనంతరం వీరికి ఐడి కార్డు తయారు చేసి దానిపై ఏరియా సేఫ్టీ అధికారి సంతకం చేసి ఇవ్వవలసి ఉండే దానితో వీరు మైనింగ్ ఏరియాలో విధులు నిర్వహిస్తున్నప్పుడు వీరి వద్ద ఈ ఐడి కార్డు ఉండవలసిన అవసరం ఉంది కానీ నేటికీ వీరికి సంబంధిత కాంట్రాక్టర్స్ ఇవ్వడం లేదని అదేవిధంగా ఏఎల్పి గని నుండి ఓసిపి 2 క్వారీ వరకు వెళ్లి అక్కడ విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు సెక్యూరిటీ కార్మికులకు అండర్ గ్రౌండ్ విటిసి మరియు క్వారీ వీటిసి లేకున్నా వీరికి అక్కడ డ్యూటీలు వేయడం మైన్ యాక్ట్ ప్రకారం సరికాదని ఇట్టి విషయాలను సంబంధిత అధికారుల దృష్టికి పలు మార్లు తీసుకువెళ్లిన పరిష్కరించకపోవడంతో తిరిగి ఆర్జీ 3 సెక్యూరిటీ ఆఫీసర్ శబిరుద్దీన్ కు వినతి పత్రం ఈ రెండు అంశాలపై ఇవ్వడం జరిగిందని కాబట్టి ఇప్పటికైనా ఇట్టి విషయాలను పూర్తిస్థాయిలో పరిశీలన చేసిన్యాయం చేయాలని వినతి పత్రంలో కోరారు.

# హత్య ప్రయత్నం చేసిన వారిని ఉరితీయాలి..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్** :జైనూరు మండలంలోని దేవుగూడ చెందిన ఆదివాసి గోండు మహిళపై అత్యాచారం,బలాత్కారం,చేసి చిత్రహింసలకు గురి చేసి హత్య చేసేందుకు ప్రయత్నించిన ముస్లిం మగ్దుమ్ ను ఉరి తీయాలని తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకగారి భూమయ్య డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొలకత్తా సంఘటన మరువక ముందే ఇలాంటి అత్యాచార ఘటనలు జరగడం సిగ్గుచేటని,దేశమంతా ఊపక్క ఆందోళన కార్యక్రమం చేపడుతుంటే మరోపక్క ఆదివాసి మహిళలపై అఘాయిత్యాలు ఆగడం లేదని అన్నారు.రాఖీ కట్టెందుకు తన వారి ఇంటికి వెళ్లేందుకు ఆటోలో ఎక్కివెళ్ళగా మార్గమధ్యలో నిర్మానుష్యంగా ఉన్న ప్రాంతంలో అత్యాచారం చేసేందుకు బలాత్కారం చేసి అత్యాప్రయత్నం చేసిన వాడిని ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ ఫాస్ట్ ట్రాక్ 1989 చట్టం కింద అత్యాచారం కేసు నమోదు చేసి వెంటనే ఫస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టుకు అప్పగించి కఠినంగా శిక్షించాలని,ఇలాంటి సంఘటనలు పునర్వంతం కాకుండా ఉండాలంటే అత్యాచార ప్రయత్నం చేసినవన్నీ ఉరి తీయాలని,ఇంకొకసారి మహిళల వైపు ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉంటాయని అన్నారు.కఠినంగా చర్యలు తీసుకోకుంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉంటాయని అన్నారు.

# నీట మునిగిన పంటలు..



**ప్రజాపక్షం/లోకేశ్వరం:**మండలంలోని ఆయా గ్రామాలలోని వరి పంటలు,సోయా పంట ఎడతెరపి కురుస్తున్న వర్షాలకు దెబ్బ తిన్న పంటలు ఇటీవలి భారీ వర్షాలకు మండల వ్యాప్తంగా పంటలు నీటమడుగుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని తెలియజేశారు.అలాగే ధర్మోర,పంచగుడి గ్రామ సమీపంలో వరి పూర్తిగా నీట మునిగాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు,నాయకలు స్పందించి రైతులను ఆదుకోవాలని తలియజేశారు.

# కులవృత్తుల వారికి కేంద్ర ప్రభుత్వం చేయూత

**ప్రజాపక్షం/బైంసా** :కుల వృత్తుల వారికి కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తూ వారికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు.బుధవారం ఎస్.ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో ఖాది ఇండియా పథకం కింద 33 మంది లబ్దిదారులకు కుమ్మరి కులస్తులకు ఎలక్ట్రికల్ పాటర్ వీల్ మట్టి పరికరాలు తయారు చేసే యంత్రాలను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక కాలానికి అనుగుణంగా కుల వృత్తుల వారు నడుచుకోవాలన్నారు.కుమ్మరి కులస్తుల సంక్షేమానికి తన వంతుగా పాటుపడుతానని తెలియజేసారు.మట్టి పాత్రలను కాల్చే యంత్రాలతో పాటు,విశ్వకర్మ పథకం కింద రుణాలను ఇప్పిస్తానని,తెలియజేశారు.ఈ సందర్భంగా ఎలక్ట్రికల్ పాటర్ వీల్ తో వాటర్ బాటిల్,పూల కుండి,ఇతర ఆధునిక కాలానికి అనుగుణంగా పాత్రలు




తయారుచేసి ఎమ్మెల్యే సమక్షంలో చూపించారు.అనంతరం ఖాదీ ఇండియా ద్వారా ట్రైనింగ్ పొందిన వారికి సర్టిఫికెట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో కుమ్మరి జాగృతి సొసైటీ నియోజకవర్గ అధ్యక్షుడు లింగన్న,మాజీ ఎంపిపి అబ్దుల్ రజాక్,మాజీ జెడ్పిటిసిలు నాయకులు సొలంకి భీమ్ రావ్,సాల్వీ రమేష్,బిజెపి సభ్యత్వ నమోదు జిల్లా కోఆర్డినేటర్ సిరం సుష్మరెడ్డి,నాయకులు చంద్రకాంత్ పటేల్,కుమ్మరి జాగృతి సొసైటి నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సమావేశం..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**

నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశాన్ని గురువార రోజున నిర్వహిస్తున్నట్లు డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు బుధవారం తెలిపారు.జిల్లా కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో మధ్యాహ్నం మూడు గంటలకు నిర్మల్,ఖానాపూర్,ముధోల్ నియోజకవర్గం సంబంధించి కార్యకర్తల సమావేశం ఉంటుందని పేర్కొన్నారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు హాజరవుతున్నారని తెలిపారు.నాయకులు,కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.